కథ

# ఇంకా తెల్లవారలేదు



నందం రామారావు

లింగాలపురం అర్ధరాత్రి చీకట్లో నిద్రపోతోంది.

ఒకే ఒక్క చోట—అదీ రాములవారి గుడిలో మాత్రం దీపం వెలుగుతోంది. గుడిలో దీపం వెలుగుతున్నా—రాములవారు మట్టుకు దీర్ఘనిద్రలో ఉన్నారు. దీపం చుట్టూ ఐదుగురు మనుషులు కూర్చున్నారు. వాళ్ల చేతుల్లో పేకముక్క లున్నాయి. పదమూడు ముక్కలాట ప్రతి రాత్రీ ఆడవలసిందే. ఇందులో ఏ ఒక్కరూ లేకపోవడమంటూ వుండదు. రాత్రులు భోజనాలు చేసి బయటకెళ్లిన తర్వాత ఇళ్లకు ఎప్పుడొస్తారో వారికే తెలియదు. గనుక, ఇళ్ల దగ్గర వారి భార్యలు ఎదురు చూడ్డం మానేశారు.

లింగాలపురం ఊరికి మధ్యలో అప్పలస్వామి కిళ్లీ కొట్టు కమ్ టీ స్టాల్ ఉంది. అప్పలస్వామికి నాలుగు పెట్రోమాక్స్ లైట్లు కూడా ఉన్నాయి.ఆ ఊళ్లో పక్కపల్లెల్లో పాపపుణ్యకార్యాలకు అప్పలస్వామి ఆ లైట్లను అద్దెకు ఇచ్చుకుంటూ ఉంటాడు.

ఆ లైట్లలో పర్మనెంట్ లైటొకటి రాములవారి గుడికి ఉంది. రోజూ చీకటి పడేసరికి, ఆ లైటు, రాములవారి గుడికి వేలాడుతూ ఉండాలి. అంటే అక్కడేదో హరికథో లేక నాటకమో జరుగుతోందని మీరనుకుంటే పొరపడినట్టే!

మరి, ఆ లైటెందుకు?

పేకోపాఖ్యానికి!

అంటే—రెండు పేకల్ని కలిపి, దులిపి డబ్బుతో ఆడుకోవడం.

ఆ ఊరికి కరెంటు లేదు గనుక, ఇంతటి భారీ పేకాటకు పెట్రోమాక్స్ లైటు తప్పకుండా కావాలి.

''నాది మళ్లీ కౌంటే!''

''నాది పెనాల్టీ, కలర్, జోకరుందని పీకాను. ఇదిగో ప్రెసిడెంటూ! నలభై ఓకులు, చూసుకో'' అంటూ ఇరవై కాగితం తీసిచ్చాడు కరణం.

''ఇవాళ ప్రెసిడెంటు మంచి వూపులో ఉన్నాడు'' అంటూ డ్రాప్ తాలూకు ఐదు రూపాయలిచ్చాడు మున్సబు.

ప్రెసిడెంటు నవ్వి ఊరుకున్నాడు, ఎటువంటి వ్యాఖ్యానం లేకుండా.

''ఇదిగో డ్రాప్'' అంటూ డబ్బిచ్చి ఊరుకున్నాడు వైస్ ప్రెసిడెంటు.

మళ్లీ ఆటలో ప్రెసిడెంటు నుంచి యెలా 'కౌంట్' గెలవాలా' అని చెన్నయ్య ఆలోచిస్తున్నాడు.

ఆట మహా జోరుగా సాగుతోంది.

నోట్లు అటూ, ఇటూ, యిటూ అటూ తిరుగుతున్నాయి.

గుడి అరుగు మీద సిగరెట్లు కాలుస్తున్నారు.

గుడి అరుగు సిగరెట్ల పీకలతో, అగ్గిపుల్లలతో నిండిపోయింది.

''చలి దంచేస్తోంది. పైగా వర్షం వచ్చేట్టుగా ఉంది. ఇంక ఇక్కడుండటం కష్టం.''

''అవును. చాలా కష్టం.''

''డబ్బు పోతే అలాగే ఉంటుంది.''

''అవును మరి. గెలిచినోళ్లకు మీకు అలాగే ఉంటుంది.''

''లేదు లేవయ్యా ఊరికే అన్నాను. ఊ పదండి. ఈ చల్లో ఇక్కడేం ఆడతాం గానీ, దానింటికెళ్లి ఆడుకుందాం పదండి.''

గబగబా అందరూ లేచారు. ఒకరు చాపలూ, మరొకరు పెట్రోమాక్స్ లైటూ, మరొకరు పేకముక్కలూ పట్టుకుని, దానింటికి బయలుదేరారు!

దానింటికంటే ఎవరో తెలుసా? తెలియదు. దానిల్లంటే అసలా ఊళ్లో ఎవరికీ తెలీదు. తెలిసిందల్లా ఈ ఐదుగురికి మాత్రమే.

ఈ గుడికి వెనకాల చిన్న పాకొకటుంది.

ఆ పాకలో సిరి గల తల్లుంది.

ఆ తల్లికి ఇరవై ఏళ్లుంటాయ్.

చక్కగా, అందంగా సన్నజాజి మొగ్గలా ఉంటుంది.

పరిమళాలు వెదజల్లే ఆ మొగ్గ పేరు పారిజాతం.

పారిజాతం అని పేరు ఉన్నా అందరూ ''లచ్చి లచ్చి'' అనే పిలుస్తారు.

ఎవరు ఎలా పిలిచినా, పారిజాతం అందరికీ అన్ని పనులు చేసిపెడుతుంది.

ఇంతలో వర్షం రానే వచ్చింది. గుడి ఆవరణంతా వర్షంతో తడిసిపోయింది. మంచి పట్టుతో, జోరుగా ఆట సాగుతున్న సమయంలో ఆషాఢమాసంలో అత్తారింటికొచ్చిన కొత్త అల్లుడిలా ఉద్ధతంగా వర్షం వచ్చేసింది. సమయం కాని సమయంలో వర్షపు చిను

కుల్లో, ఆ ఊరి పెద్దలకు 'పేకాడు'కోవడానికి 'ప్లేస్' లేకపోయింది.

గబగబా వెళ్లి పారిజాతం ఇంటి తలుపు తట్టారు.

ఆ సమయంలో పారిజాతం మహాళమ్మగా వాళ్ల మామను కలలో ఇరికించుకుని మహా సంబరపడిపోతోంది. ఆ కల పూర్తి కాక మునుపే పారిజాతం కళ్లు తెరిచి, వెళ్లి తలుపు తీసింది.

"ఎంత సేపటికే పారిజాతం తలుపు తీసేది? ఇవతల మేం వర్షంలో తడిసిపోవడంలా?"

"అదిగో అక్కడ ఆడుకుందాం. చాపలు అక్కడ వేసుకుంటే బావుంటుంది. చలి కూడా ఉండదు."

"అలాగే."

"ఇదిగో పారిజాతం, నువ్వెళ్లి ఆ మూల పడుకో. మీ బాబు లేడా? వాడు రాగానే ఇదిగో ఈ ఐదు రూపాయలూ వాడికివ్వు. మేము వెళ్లేటప్పుడు లేపుతాం గానీ, నువ్వెళ్లి పడుకో".

పారిజాతం సమాధానంతో నిమిత్తం లేకుండానే, వాళ్లంతా వెళ్లి ఆ మూలన ఆడుకోసాగారు.

"మీరిక్కడ ఆడుకోవడానికి వీల్లేదు, వెళ్లిపోండి!" అని పారిజాతం చెప్పాలనుకుంది. చెప్పినా ఏం ప్రయోజనం ఉండదని తెలిసే ఊరుకుంది. అందుకనే వెళ్లి, ఒక మూలగా గోడకానుకుని కూర్చుని కళ్లు మూసుకుంది.

నిద్ర రావడం లేదు.

కళ్లల్లోకి మావ రావడం లేదు.

బయట వర్షం పెద్దదైంది.

చూరు నుంచి కారుతున్న చినుకులు వింతగా శబ్దం చేస్తున్నాయి. ఉరుములు, మెరుపులూ ఒకదాని కొకటి పోటీ పడుతున్నాయి. చలి గాలి వూచి వూచి కొడుతోంది.

"ఈ టైమ్‌లో మిలట్రీలో ఉన్న మావ ఏం చేస్తూ ఉంటాడో?"

అక్కడ కూడా ఇలాగే వర్షం పడుతూ ఉంటుందా?

పాపం!మావ ఈ చలికి యెలా ఉంటాడో?

నెల రోజుల్లో వచ్చి పెళ్లి చేసుకుంటానని ఉత్తరం రాశాడు. మావ తొందరగా వస్తే బావుణ్ను, పెళ్లి చేసుకొని, ఎంచక్కా మావతో పట్నం వెళ్లిపోవచ్చును.

ఎక్కడో దూరంగా పిడుగు పడింది.

పారిజాతం ఉలిక్కిపడి చుట్టూ చూసింది.

పేకాట జోరుగా సాగుతోంది.

వాళ్లంతా ఏవిటేవిటో చెప్పుకుని నవ్వుకుంటున్నారు.

ఈ సమయంలో తండ్రి ఇంటి దగ్గర లేకపోవడం పారిజాతం తిట్టుకొంది. ఈ సారి పేకాటకు ఇల్లు కావాలంటూ వస్తే చస్తే ఇవ్వ కూడదు!

"ఎవరు లోపల? తలుపు తియ్యండి!" తలుపు దబదబా కొడు తున్న శబ్దం.

"ఇంత రాత్రిలో, ఈ చలిలో ఈ వర్షంలో ఎవరై ఉంటారా?" అనుకుంటూ పారిజాతం వెళ్లి తలుపు తీసింది.

సన్నటి వెలుతుర్లో తన కెదురుగా ఉన్న మనుషుల్ని చూసి పారి జాతం మ్రాన్పడి పోయింది. నోట మాట రాక కంగారుపడసాగింది.

నలుగురు పోలీసులు టార్చి లైటు వేసుకుని లోపలికొచ్చారు.

ఒక మూలగా పేకాడుతున్న ప్రెసిడెంటూ, వైస్ ప్రెసిడెంటూ, కర ణం, మునసబు, చెన్నయ్యా హతాశులై ఏం చెయ్యాలో, ఎటు వెళ్లాలో తెలియక, పోలీసులకేసి చూసి, వెకిలిగా నవ్వి ఊరుకు న్నారు.

ఇద్దరు కానిస్టేబుల్స్ వాళ్ల దగ్గర కెళ్లి పేకలూ, చాప మీదున్న డబ్బూ తీశారు.

"డబ్బు తీసుకొని మమ్మల్ని వదిలేయండి!" అందరూ ఒకేసారి అన్నారు.

"అదేం కుదరదు! బయట వ్యానుంది, ఎక్కండి!"

"ఏవండోయ్! అసలు మేం ఎవరనుకున్నారు? ఈయన కరణం, మరి ఈయనేమో..."

"ఊరికి పెద్దలై ఉండి మీరే పేకాడితే ఎలాగండీ?"

"ఎప్పుడైనా సరదాకి ఆడ తామండి. పల్లెటూరు గదా. ఏం తోచి చావదు. అందు కని ఏదో..."

"మీరెన్నైనా చెప్పండి. మిమ్మల్ని వదిలేది లేదు. వ్యాన్‌లో ఎస్.ఐ. గారు న్నారు. ఆయన్తో చెప్పండి. ఆయన చాలా స్ట్రిక్ట్. మీరేం చెప్పినా లాభం లేదు. ఇదిగో ఫిఫ్టీ వన్, ఆ చాపలూ, పెట్రోమాక్స్ లైటూ, పేకలూ, తలొకటి పుచ్చుకుని రండి" అంటూ, హెడ్ కాని స్టేబుల్, పారిజాతం దగ్గర కొచ్చి-"ఏవిటే అలా చూస్తావ్? ఊ ఊ! పద నువ్వు కూడా స్టేషన్‌కి!" అన్నాడు.

"ఎవరు లోపల? తలుపు తియ్యండి!" తలుపు దబదబా కొడు తున్న శబ్దం."ఇంత రాత్రిలో, ఈ చలిలో ఈ వర్షంలో ఎవరై ఉంటారా?" అనుకుంటూపారిజాతం వెళ్లి తలుపు తీసింది. సన్నటి వెలుతుర్లో తన కెదురుగా ఉన్న మనుషుల్ని చూసి పారి జాతం మ్రాన్పడి పోయింది. నోట మాట రాక కంగారుపడసాగింది. నలుగురు పోలీసులు టార్చి లైటు వేసుకుని లోపలికొచ్చారు.

"నేనాండి-ఎందుకు?"

హెడ్-కానిస్టేబుల్ నవ్వి పారిజాతంకేసి చూసి-"అర్ధరాత్రి టైమ్‌లో నలుగురు మగాళ్ల మధ్యన ఆడది ఉండకూడదు. అది నేరం. ఊఁ, పద!" అంటూ లాఠీతో ముందుకు తోశాడు.

ఆ వర్షంలో, ఆ చీకట్లో వాళ్లందర్నీ ఎక్కించుకుని పోలీస్ వ్యాన్ ముందుకు కదిలింది.

పోలీస్ స్టేషన్‌లో ఒక మూలన చీకటి జాగాలో మోకాళ్ల మీద తల ఆన్చి కన్నీళ్లు కూరుస్తూ కూర్చుండిపోయింది పారిజాతం.

ఇప్పుడు తనేం చేయలేదు.

తనేం చెయ్యలేదనీ, తనకేం తెలియదనీ, తనను వదిలి పెట్టమనీ, సబ్-ఇన్‌స్పెక్టర్ బాబుకు చెబుదామని ఎంత ప్రయత్నించినా, ఆ బాబు వినిపించుకోకుండా కసురుకుంటున్నాడు.

ఈ సంగతి మావకు తెలిస్తే ఇంకేమైనా ఉందా?

బయట వరండాలో ఇద్దరు కానిస్టేబుల్స్ పక్కలు వేసుకుని కూర్చుని కబుర్లాడుకుంటున్నారు. ఎస్.ఐ. సీరియస్‌గా రాసుకుంటు న్నాడు. ఎస్.ఐ.కి కొంచెం అవతల బెంచి మీద లింగాలపురం పెద్ద మనుషులు కూర్చుని, యేమిటేమిటో ఆలోచిస్తున్నారు.

ఆలోచిస్తున్న ప్రెసిడెంటు నెమ్మదిగా లేచి ఎస్.ఐ.దగ్గర కొచ్చి-"అయ్యా, గడ్డి తిని ఈ వేళ మీకు దొరికిపోయాం. ఇంకె ప్పుడూ ఆడం. దయచేసి మమ్మల్ని వదిలెయ్యండి. తెల్లారితే మా ఊళ్లో తలెత్తుకోలేం, రాత్రి పేకాట్లో మీకు దొరికిన పాతికవేల రూపా యలున్నాయిగా, ఆ డబ్బు తీసుకుని మమ్మల్ని వదిలెయ్యండి" అని అన్నాడు.

"అదేం కుదరదు! ఈ పాతిక పదివేల రూపాయలు గనుక కోర్టులో పెడితే మీకు శిక్ష ఎక్కువ పడుతుంది. ఏమైనా సరే కోర్టు కెళ్లవలసిందే!"

"తమరు అలాగంటే ఎలాగండి? తమరు కొంచెం చూసీ చూడ నట్టు సర్దుకుపోవాలి."

"ఇంతకు అదెవరు?"

# మన బ్లూ లాగూన్



స్థానికులు దీన్ని 'అరమనె తిట్టు' అని పిలుస్తారు. మైసూర్ మహారాజైన 'నాల్వాడి కృష్ణరాజ ఒడెయర్' ఈ ద్వీపం సమీపంలో వేసవికాల స్థలంలో ఓ భవంతి నిర్మించాలనుకున్నారు. అప్పటి నుంచి ఈ ప్రదేశానికి 'అరమనె తిట్టు' అనే పేరు వచ్చింది. కాలేజి విద్యార్థులు విహారయాత్రకై ఇక్కడికి వచ్చి దీనికి 'బ్లూ లాగూన్' అనే ఇంగ్లీష్ సినిమా పేరు పెట్టారు.

మైసూర్‌లో సముద్రతీరం ఉందంటే ఎవరన్నా నమ్ముతారా?

ఇక్కడ విశిష్టత గల ఓ పిక్‌నిక్ స్పాటొకటుంది. దీని పేరు అరమనె తిట్టు. కాలేజీ యువతీయువకుల మాటల్లో ఇది బ్లూ లాగూన్ అని పేరు గాంచింది.

మైసూర్ నుంచి కృష్ణరాజసాగర్ డ్యామ్ మార్గంలో వెళ్తే కృష్ణరాజ సాగరగ్రామం వెనుక ఈ అరమనె తిట్టు ఆలియాస్ బ్లూ లాగూన్ పిక్‌నిక్ స్పాట్ వుంది. ఇది కృష్ణరాజ సాగర్ డ్యామ్ వెనుక భాగానికి సుమారుగా 4 కి.మీ.ల దూరంలో ఉన్న ఈ ద్వీపం దగ్గర, పల్లపు మట్టి రోడ్డులో ముందుకు సాగి, ఈ ప్రదేశాన్ని చేరుకోవాలి. మట్టి రోడ్డు పక్కన సుమారుగా 50-60 అడుగుల ఎత్తుపల్లాల్లో ఎక్కడ పడిపోతామో అని భయం కలుగుతుంది. అక్కడ సముద్రంలా కనిపించే విశాలమైన డ్యామ్ వెనుక భాగం మనకు కనిపిస్తుంది. దాని మధ్యలోనే అతిసుందరంగా అందరినీ ఆకర్షిస్తూ నెలకొని వుంది బ్లూ లాగూన్. గట్టు నుంచి కొంత దూరంలోనే ద్వీపం జిగేల్‌మంటూ కనిపిస్తుంది. పశ్చిమసముద్రతీరంలో ఉండే గాజు వంటి నీరు ఈ గట్టు నుంచి కనబడుతాయి.

ఈ బ్లూ లాగూన్‌లో చాలా విశేషాలున్నాయి. ఇదో చిన్న ద్వీపం. కె.ఆర్.ఎస్. డ్యామ్‌పై నిలచి చూస్తే, పచ్చ రంగులో మెరిసే ద్వీపం కనువిందు చేస్తుంది. 15 ఎకరాల విస్తరణలోని ఈ ద్వీపంలో సముద్రతీరంలో విస్తరించిన ఇసుక పైకి కావేరి అలలు ఆటలాడుకుండా వుంటాయి. అక్కడి ఆహ్లాదకరవాతావరణం చూస్తే, ఆహా! స్వర్గసుఖం ఇదేననిపిస్తుంది. కాలేజీ విద్యార్థులైతే, ఇక్కడి నీటిలో సంతృప్తిగా ఈతల్లో మునిగిన తరువాతే వెళతారు.

సామాన్యంగా కె.ఆర్.ఎస్.లో 124 నుంచి 100 అడుగుల ఎతున నీరు నిలిచినప్పుడు, ద్వీపం అంచుల వరకు నీరు నిండి ఉంటుంది. 100 అడుగుల కంటే నీరు తక్కువ వున్నప్పుడు ద్వీపం చుట్టూరా వ్యాపించిన నీటితో ద్వీపం విశాలంగా కనిపిస్తుంది. ఉద్యానవన విభాగం అధీనంలో ఉన్న ఈ ద్వీపంలో అరటి, కొబ్బరి, మామిడి, సపోటా, పనస తోటలున్నాయి. కె.ఆర్.ఎస్. నీటితో నిండి ఉన్నప్పుడు, పడవల మీద సరదాగా ఈ ద్వీపానికి, విహారయాత్రకు వెళ్లవచ్చు. అటువంటప్పుడు, పడవ చుట్టూ సుమారుగా 25-30 అడుగుల లోతు నీరు ఉంటాయి. ఈ ద్వీపం, మైసూర్‌లోని ఇలవాల హోబళికు చెందిన మల్లేగౌడ కొప్పలి ప్రదేశం దాకా వ్యాపిస్తుంది. చాలా కూల్ లుక్ ఉన్న ఈ ప్రదేశాన్ని సుందరమైన పర్యాటకప్రాంతంగా నిర్మించే అవకాశాలన్నీ ఉన్నాయి. వేసవిలో నీరు తక్కువ ఉన్న కారణంగా, తీరం నుంచి ద్వీపం వరకూ కాలినడకనే చేరుకోవచ్చు. అయితే వర్షకాలంలో దూరం నుంచి చూడటమే శ్రేయస్కరం. దీనికి సమీపంలోనే కె.ఆర్.ఎస్. డ్యామ్, బృందావనం ఉన్నాయి. మైసూర్ మార్గంలో బలమురి, ఎడమురి దగ్గరలోనే ఉన్నందువల్ల, ఒక రోజు అద్భుత ఆహ్లాదకరప్రాంతాన్ని దర్శించవచ్చు.

- ఉమాసంజీవని

---

"అదా పారిజాతం. మహా చురుకైంది."

ఎస్ఐ నవ్వి, "బావుంది. ఎక్కడా కాటా తగిలినట్టు లేదు"-కుర్చీ లోంచి లేచి దొడ్డి వైపు వెళ్లాడు.

ప్రెసిడెంటు నెమ్మదిగా ఎస్.ఐ. వెనకాలే దొడ్లోకెళ్లాడు.

పది నిముషాల్లో ప్రెసిడెంటు మహా సంతోషంగా దొడ్లో నుంచి లోపలికొచ్చి, సరాసరి పారిజాతం దగ్గరకెళ్లి-"చూడు పారిజాతం! నువ్వేం దిగులు పడకు. ఎస్.ఐ. గారితో అంతా చెప్పాను. వదిలేస్తాడు. ఇప్పుడు మేం అంతా ఇంటికి వెళుతున్నాం. ఇంటికి వెళ్లిన తర్వాత మీ నాన్నకు సర్దిచెబుతాం. తెల్లారుతూనే నువ్వు మన ఊరు రాకపోతే నేనొచ్చి నిన్ను విడిపించికెళతాను. ఏమిటీ, వింటున్నావా?" అని అన్నాడు.

"మీరెళ్లిపోతే, ఇక్కడ నేనొక్కదాన్నే ఎలాగండి?"

"ఒసే పిచ్చిదానా! ఇది పోలీస్ స్టేషన్. అన్యాయానికి ఇక్కడ తావుండదు. నీకేం భయం లేదు. నీతోపాటు స్టేషన్ ఎస్.ఐ. గారు కూడా ఉంటారు గదా!" అంటూ ప్రెసిడెంటు అక్కడ నుంచి గబగబా వెళ్లిపోయాడు. పోలీస్ స్టేషన్ అంతా నిశ్శబ్దంగా ఉంది.

అంత వరకూ కబుర్లాడుకుంటూ వరండాలో కూర్చున్న ఇద్దరు కానిస్టేబుల్స్ ఎప్పుడో బయటకు వెళ్లిపోయారు.

అప్పుడే గోడ గడియారం మూడు గంటలు కొట్టింది. కునికిపాట్లు పడుతున్న పారిజాతం భుజం మీద ఎవరో చెయ్యి వేసినట్లు అనిపిస్తే తలెత్తి చూసింది.

ఆమె కెదురుగా ఎస్.ఐ.!

ఆమె రెండు భుజాలనూ బలంగా పట్టుకుని లేవదీసి ముందుకు తీసుకోబోయాడు.

"అయ్యా! నన్నొదలండి. మీకు దణ్ణం పెడతాను" అంది.

"నీకేం భయం లేదు. కాసేపు కళ్లు మూసుకో. లేదా కటకటాల్లోకి తోసేస్తాను!" అంటూ ఆమె మీద చెయ్యి వేయబోయాడు.

పారిజాతానికి నోట మాట రాక, ఎలా తప్పించుకోవాలో తెలియక, పెనుతుపానుకు ఊగుతున్న చెట్టులా, చివరి క్షణాల్లో అంతిశ్వాస విడుస్తున్న అల్పప్రాణిలా గిలగిల్లాడిపోయింది!

వేడుకుంది.

ప్రాధేయపడింది.

కాళ్లు పట్టుకుంది.

కన్నీళ్లు కార్చింది!

ఐనా, ఆ పోలీసు అధికారి ఇవేవీ పట్టించుకోలేదు. తన ముందున్న అందమైన రుచి గల ఫలాన్ని ఎప్పుడు కొరికేద్దామా అని ఆరాటపడుతున్నాడు.

ఆ ఆరాటంలో నీతినీ, ధర్మాన్నీ, న్యాయాన్ని వదిలేసిన ఆ పోలీసు అధికారి, వీటన్నింటినీ నవ్వులపాలు చేస్తూ, పారిజాతాన్ని చీకటి గదిలోకి రెక్కపుచ్చుకుని బరబరా ఈడ్చికెళ్లాడు.

ఇంకా తెల్లవారలేదు!

ఎప్పుడు తెల్లవారుతుందో మరి?